ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :233 మంగళవారం జూన్ 16 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## మందగించిన రుతుపవనాలు...



- దేశానికి వర్షాల ఆందోళన
- 64 శాతానికి చేరిన లోటు
- రైతుల్లో పెరుగుతున్న ఆందోళన
- వారం చివర్లో మారే అవకాశం

న్యూఢిల్లీ,జూన్ 15(మనప్రజాప్రతినిధి): జూన్ ప్రారంభంలో దేశవ్యాప్తంగా ఆశాజనకంగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు అకస్మాత్తుగా మందగించడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఖరీఫ్ సాగు పనులు ఊపందుకోవాల్సిన సమయంలో వర్షాలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. జూన్ 4 నుంచి జూన్ 15 వరకు దేశంలో 53.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా కేవలం 19.2 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. దీంతో దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు 64 శాతానికి చేరుకుంది. దేశంలోని మధ్య భారతం, దక్షిణాది రాష్ట్రాలు, తూర్పు భారతంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షాలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పూర్తిగా ఆగిపోవడంతో రైతులు విత్తనాలు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. ఇప్పటికే సాగుకు సిద్ధమైన భూములు తేమ లేక ఎండిపోతుండగా, నీటిపారుదల వనరులపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. రుతుపవనాలపై ఆధారపడే లక్షలాది మంది రైతులకు ఈ పరిస్థితి

2

## సరిహద్దు భద్రతకు కొత్త వ్యూహాలు



- ఆధునిక సాంకేతికత వినియోగం
- చొరబాట్లపై కఠిన నిఘా
- భద్రతలో నూతన మార్పులు

న్యూఢిల్లీ,జూన్ 15 (మన ప్రజాప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా భద్రతా పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో సరిహద్దుల రక్షణ ప్రతి దేశానికి అత్యంత కీలక అంశంగా మారింది. సాంప్రదాయ భద్రతా విధానాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దేశాలు తమ సరిహద్దులను మరింత పటిష్ఠం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా ఉగ్రవాదం,

2

## స్టార్టప్‌లకు చంద్రబాబు పిలుపు



- ఆవిష్కరణలకు పెట్టుబడులు అవసరం
- భారత్ యువశక్తిపై ప్రశంసలు
- ఏపీలో అవకాశాలు అపారం

2

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్...?

-సానుకూల నిర్ణయం ప్రకటించిన నటుడు
-తమిళ రాజకీయాల్లో కొత్త చర్చ
-ఉప ఎన్నికలపై ఆసక్తి



చెన్నై, జూన్ 15 (మనప్రజాప్రతినిధి): ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారనే ఊహాగానాలకు ఆయన తాజా వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి. ప్రజలు, అభిమానుల నుంచి వస్తున్న విస్తృత మద్దతు నేపథ్యంలో రాజకీయ ప్రవేశంపై తాను సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు లారెన్స్ వెల్లడించారు. త్వరలోనే దీనిపై పూర్తి స్థాయి ప్రకటన చేస్తానని స్పష్టం చేశారు. చెన్నైలోని తన నివాసంలో అభిమానులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన లారెన్స్, రాజకీయాల్లోకి రావాలంటూ అనేక మంది కోరుతున్నారని తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమ, విశ్వాసం తనను ఆలోచింపజేసిందని పేర్కొన్నారు. అందుకే రాజకీయ భవిష్యత్తుపై ఒక నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. అయితే తుది ప్రకటనను సరైన సమయంలో వెల్లడిస్తానని చెప్పారు.త్వరలో తన తల్లి, అభిమానులు, మద్దతుదారులతో కలిసి భారీ సమావేశం నిర్వహించనున్నట్లు లారెన్స్ తెలిపారు. ఆ సమావేశంలో తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. దీంతో ఆయన ఏ పార్టీ తరఫున రాజకీయాల్లోకి వస్తారు, ఏ బాధ్యతలు చేపడతారనే అంశాలపై ఆసక్తి నెలకొంది. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి విజయ్ నాయకత్వంలోని పార్టీ ఘన విజయం సాధించింది. రెండు స్థానాల్లో విజయం సాధించిన విజయ్ ఒక నియోజకవర్గానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఆ స్థానం నుంచి రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశం ఉందనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.గతంలో ఒక వీడియో సందేశం ద్వారా రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని లారెన్స్ కోరారు. తన సేవా కార్యక్రమాలకు లభించిన మద్దతు, ప్రజల స్పందన తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆ స్పందన ఆధారంగానే రాజకీయ ప్రవేశంపై ముందడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పాఠశాలలు, దేవాలయాల సమీపంలోని మద్యం దుకాణాల మూసివేత వంటి అంశాలపై విజయ్ పార్టీ విధానాలను లారెన్స్ బహిరంగంగా ప్రశంసించారు. దీంతో ఆయన ఆ పార్టీలో చేరే అవకాశాలపై మరింత చర్చ జరుగుతోంది. సభ్యత్వం, ఎన్నికల బరిలో నిలిచే అంశంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో తమిళ రాజకీయాల్లో కొత్త సమీకరణాలపై అందరి దృష్టి నిలిచింది.

## బాల్య వివాహాలపై రాష్ట్రవ్యాప్త పోరు

- తరుణితో ప్రభుత్వం ఒప్పందం
- బాలికల సాధికారతకు ప్రాధాన్యం
- అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం



2

## సింగపూర్ పెట్టుబడులకు ఏపీ ఆహ్వానం

- పెట్టుబడులపై చంద్రబాబు దృష్టి
- అత్యాధునిక రంగాలకు ప్రాధాన్యం
- ఏపీ సామర్థ్యాలపై వివరణ



సింగపూర్, జూన్ 15 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సింగపూర్‌లో భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ప్రముఖ సంస్థలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను చంద్రబాబు వివరించారు. ఆహార ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం సాంకేతిక రంగాల్లో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, అనుకూల పారిశ్రామిక విధానాలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వ్యవసాయ రంగంలో కూడా

2

## రెండేళ్ల పాలన.. ప్రజల విశ్వాసమే బలం

-సంక్షేమంతో అభివృద్ధి పయనం
-యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి
-డ్రగ్స్‌పై రాజీలేని పోరాటం



విజయనగరం, జూన్ 15 (మనప్రజాప్రతినిధి): ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసిందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయనగరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభలో పాల్గొన్న ఆమె, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పించాయని ఆమె తెలిపారు. మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరాలనే లక్ష్యంతో పాలన కొనసాగుతోందని చెప్పారు.యువత రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొన్న మంత్రి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం

2

# మందగించిన రుతుపవనాలు...



మొదటి పేజీ తరువాయి

ఆందోళనకరంగా మారింది. జూన్ 15న ఇన్‌శాట్-3 డీఎస్ ఉపగ్రహం పంపిన చిత్రాలు కూడా రుతుపవనాల బలహీనతను స్పష్టంగా చూపించాయి. సాధారణంగా ఈ సమయంలో మధ్య భారతం, ద్వీపకల్ప ప్రాంతాలు దట్టమైన మేఘాలతో కనిపిస్తాయి. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో మేఘాల కదలికలు చాలా పరిమితంగా ఉన్నాయి. హిమాలయ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర భారతంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే మేఘావరణం కనిపిస్తోంది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో మేఘాల చలనం తగ్గిపోవడం వర్షాల కొరతకు ప్రధాన కారణంగా మారింది. వాతావరణ నిపుణుల విశ్లేషణ ప్రకారం సముద్రాల్లో తేమ కొరత వల్ల కాకుండా, ఎగువ వాతావరణ పొరల్లో చోటుచేసుకున్న మార్పుల వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా రుతుపవనాల కాలంలో తూర్పు దిశగా వీచే గాలులు మేఘాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయి. అయితే ఈ ఏడాది పశ్చిమ దిశగా వీచే జెట్ స్ట్రీమ్ గాలులు దక్షిణ దిశగా జరగడంతో వర్ష మేఘాల అభివృద్ధి బలహీనపడింది. ఫలితంగా రుతుపవనాల వ్యవస్థ తాత్కాలికంగా మందగించింది. ఈ పరిస్థితిని వాతావరణ శాస్త్రవేత్తలు 'మాన్సూన్ విరామ దశ'గా పేర్కొంటున్నారు. అంటే రుతుపవనాలు పూర్తిగా వెనక్కి తగ్గిపోలేదని, కొద్ది రోజులపాటు వాటి ప్రభావం మాత్రమే తగ్గిందని చెబుతున్నారు. గతంలో కూడా ఇలాంటి పరిస్థితులు నమోదైనప్పటికీ, ఆ తర్వాత రుతుపవనాలు మళ్లీ బలపడి విస్తృతంగా వర్షాలు కురిపించిన సందర్భాలు ఉన్నాయని నిపుణులు గుర్తుచేస్తున్నారు. అయితే దేశవ్యాప్తంగా రైతులకు కొంత ఊరట కలిగించే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ వారం చివరినాటికి ఎగువ వాతావరణంలో గాలుల తీరు మారే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆ మార్పులు అనుకూలిస్తే నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారి దేశంలోని అనేక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అందరి చూపు ఆకాశం వైపే ఉండగా, రాబోయే రోజుల్లో కురిసే వర్షాలు ఖరీఫ్ సాగు భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి.

# సరిహద్దు భద్రతకు కొత్త వ్యూహాలు



మొదటి పేజీ తరువాయి

అక్రమ చొరబాట్లు, ఆయుధాల స్మగ్లింగ్, మాదక ద్రవ్యాల రవాణా వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో సరిహద్దు భద్రతకు కొత్త వ్యూహాలు అవసరమవుతున్నాయి. భారత్ వంటి విస్తారమైన భూభాగం కలిగిన దేశాలకు సరిహద్దు భద్రత అత్యంత ప్రాధాన్య అంశంగా నిలుస్తోంది. పర్వత ప్రాంతాలు, అడవులు, ఎడారులు, నదీ ప్రాంతాల గుండా వేల కిలోమీటర్ల మేర విస్తరించిన సరిహద్దులను కాపాడడం పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ఆధునిక నిఘా వ్యవస్థలు, అధునాతన కెమెరాలు, సెన్సార్లు, కృత్రిమ మేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను వినియోగించే ప్రయత్నాలు వేగం పుంజుకున్నాయి. ఇటీవలి కాలంలో డ్రోన్ల వినియోగం సరిహద్దు భద్రతలో కీలక పాత్ర పోషిస్తోంది. మానవుల ద్వారా చేరుకోవడం కష్టమైన ప్రాంతాల్లో డ్రోన్లు నిరంతర నిఘాను కొనసాగిస్తున్నాయి. అనుమానాస్పద కదలికలను వెంటనే గుర్తించి భద్రతా బలగాలకు సమాచారాన్ని అందించడం ద్వారా స్పందన సమయాన్ని తగ్గిస్తున్నాయి. దీనివల్ల చొరబాట్లను ప్రారంభ దశలోనే అడ్డుకునే అవకాశం పెరుగుతోంది. కృత్రిమ మేధ ఆధారిత భద్రతా వ్యవస్థలు కూడా కొత్త మార్పులకు దారితీస్తున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో సేకరించే భారీ సమాచారాన్ని విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించే సామర్థ్యం ఈ వ్యవస్థలకు ఉంది. భద్రతా సిబ్బంది తీసుకోవాల్సిన నిర్ణయాలకు ఇవి తోడ్పాటునందిస్తున్నాయి. దీంతో భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా మారుతున్నాయి. సరిహద్దు భద్రతలో మౌలిక వసతుల అభివృద్ధి కూడా కీలక అంశంగా మారింది. సరిహద్దు ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఆధునిక చెక్‌పోస్టుల నిర్మాణం వేగవంతమవుతోంది. ఈ సదుపాయాలు భద్రతా బలగాల రాకపోకలను సులభతరం చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచుతున్నాయి. భద్రతా సవాళ్లు కేవలం భౌతిక సరిహద్దులకే పరిమితం కావడం లేదు. సైబర్ దాడులు, సమాచార యుద్ధాలు, డిజిటల్ చొరబాట్లు కూడా కొత్త ముప్పులుగా మారుతున్నాయి. అందువల్ల దేశాలు సైబర్ భద్రతను కూడా సరిహద్దు రక్షణలో భాగంగా పరిగణిస్తున్నాయి. సమాచార వ్యవస్థలను రక్షించడం ద్వారా జాతీయ భద్రతను మరింత బలోపేతం చేయాలని ప్రయత్నిస్తున్నాయి. పొరుగు దేశాలతో సమన్వయం కూడా సరిహద్దు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుంది. సమాచార మార్పిడి, ఉమ్మడి చర్యలు, భద్రతా సహకారం ద్వారా అనేక ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. అంతర్జాతీయ సహకారం పెరిగితే అక్రమ కార్యకలాపాలను అరికట్టడం మరింత సులభమవుతుంది. భవిష్యత్తులో సరిహద్దు భద్రత పూర్తిగా సాంకేతికత ఆధారితంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. డ్రోన్లు, కృత్రిమ మేధ, ఉపగ్రహ నిఘా, స్వయంచాలక పర్యవేక్షణ వ్యవస్థలు భద్రతా రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్తున్నాయి. అయితే సాంకేతికతతో పాటు శిక్షణ పొందిన మానవ వనరులు, సమర్థవంతమైన వ్యూహాలు, అంతర్జాతీయ సహకారం కూడా సమానంగా అవసరం. దేశ సార్వభౌమత్వం, ప్రజల భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం సరిహద్దు భద్రతను మరింత పటిష్ఠం చేయడం కాలానుగుణ అవసరంగా మారింది. మారుతున్న సవాళ్లకు అనుగుణంగా కొత్త వ్యూహాలను అమలు చేయడం ద్వారానే దేశాలు భద్రతా రంగంలో ముందంజలో నిలవగలవ

# బాల్య వివాహాలపై రాష్ట్రవ్యాప్త పోరు



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, జూన్ 15 (మన ప్రజాప్రతినిధి): రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నివారణ వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తరుణి స్వచ్ఛంద సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బాల్య వివాహం కేవలం కుటుంబానికి సంబంధించిన సమస్య కాదని, సమాజ భవిష్యత్తును ప్రభావితం చేసే తీవ్రమైన సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల చదువు మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదురుకావడం, ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాల్య వివాహం బతుకు ఆగం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా యువత, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికే బాల్య వివాహాల నిర్మూలనకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు తరుణి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి బాలికకు రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు వెల్లడించారు. బాల్య వివాహాల దుష్పరిణామాలు, మైనర్ గర్భధారణల ప్రమాదాలపై సమగ్ర అవగాహన కల్పించి వాటిని నివారించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తరుణి సంస్థ వ్యవస్థాపకురాలు మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. సాంకేతిక సహకారం, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాల ద్వారా బాలికల భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి పనిచేస్తే బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్టార్టప్‌లకు చంద్రబాబు పిలుపు



మొదటి పేజీ తరువాయి

సింగపూర్, జూన్ 15 (మన ప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలు, సాంకేతికత, స్టార్టప్‌లకు కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నేడు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని, అత్యుత్తమ ఆవిష్కరణలకు పెట్టుబడులు అందించేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడే స్థాయి ఆవిష్కరణలు భారత్‌లో పుట్టుకొస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. యువతలో ఉన్న ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటల్ సంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. స్టార్టప్‌లకు సరైన ఆర్థిక మద్దతు లభిస్తే అవి ప్రపంచ స్థాయి సంస్థలుగా ఎదిగే సామర్థ్యం కలిగి ఉన్నాయని తెలిపారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కలిగి ఉన్న దేశంగా నిలిచిందని ముఖ్యమంత్రి వివరించారు. జనాభా ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశం వేగంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. ఆధునిక ఆలోచనలు, సాంకేతికత ఆధారిత పాలనతో దేశం కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటోందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని చంద్రబాబు అన్నారు. డిజిటల్ మార్పులు, మౌలిక సదుపాయాల విస్తరణ, స్టార్టప్‌ల ప్రోత్సాహం వంటి అంశాలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. సాంకేతికత, కృత్రిమ మేధస్సు, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, వేగవంతమైన అనుమతులు, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు రాష్ట్ర ప్రత్యేకతగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే, రాష్ట్ర మంత్రి పి. నారాయణతో పాటు ప్రముఖ వెంచర్ కాపిటలిస్టులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, స్టార్టప్ భాగస్వామ్యాలు, భవిష్యత్ సాంకేతిక రంగాల అభివృద్ధిపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశం ద్వారా రాష్ట్రంలో కొత్త పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు మార్గం సుగమం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సింగపూర్ పెట్టుబడులకు ఏపీ ఆహ్వానం



మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రత్యేక స్థానం సంపాదించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రైతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఉద్యాన పంటలను ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే అనేక వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని, భవిష్యత్తులో ఆహార ఉత్పత్తుల ట్రేసబిలిటీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రోబోటిక్స్, వైద్య పరికరాల తయారీ, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెరిగితే రాష్ట్ర యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక పాలన, అనుకూల వ్యాపార వాతావరణంతో ఆకర్షణీయ గమ్యస్థానంగా మారుతోందని ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యాలు కీలకమని భావిస్తున్న ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సింగపూర్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా మరిన్ని చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ భేటీ రాష్ట్రంలో కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేసే అవకాశముందని అధికారులు భావిస్తున్నార

# రెండేళ్ల పాలన..ప్రజల విశ్వాసమే బలం



మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందన్నారు. పరిశ్రమల ప్రోత్సాహం, పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నామని వివరించారు. ఉద్యోగాలు మాత్రమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెంచుతున్నామని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆమె ప్రస్తావించారు. రైతులకు అవసరమైన మద్దతు, సాంకేతిక సహాయం, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేపట్టిన చర్యలను వంగలపూడి అనిత వివరించారు. "డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్" లక్ష్యంతో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరిన మంత్రి, ప్రజల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అనే మూడు స్తంభాలపై కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
## తుంబూరు దయాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో 46 మందికి అందజేత ఖమ్మం : "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు.కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సూర్యాపేట రూరల్ పరిధిలోని...
## అంజనాపురి, మానస నగర్ కాలనీల్లో పోలీసుల 'కార్డన్ అండ్ సెర్చ్'



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ 26 ద్విచక్ర వాహనాలు ఆరు కారులు స్వాధీనం.ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీల వ్యక్తిగత వివరాలు ప్రస్తుత స్థితిగతులు పరిశీలన.కాలనీలోని ప్రతి నివాసం ప్రతి వ్యక్తి తనకి.అప్రమత్తత, అవగాహనతోనే నేరాలు నివారించవచ్చు.సీసీ కెమెరాలు ఏర్పాటుతో కాలానికి రక్షణ వలయం.సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్..సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ (ఐపిఎస్) ఆదేశాల మేరకు, నేర నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో సోమవారం తెల్లవారుజామున సూర్యాపేట రూరల్ పరిధిలోని అంజనాపురి మరియు మానస నగర్ కాలనీల్లో పోలీసులు మెరుపు దాడి (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు.ఈ తనిఖీల్లో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ మరియు సుమారు 80 మందికి పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి నివాసాన్ని, ప్రతి వ్యక్తిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్ మరియు మహారాష్ట్రల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్న కూలీల వివరాలను సేకరించి, వారి నేపథ్యాన్ని పరిశీలించారు.తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నవి ఈ సోదాల సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలనులిలి మరియు 6 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ప్రజలకు డీఎస్పీ ప్రసన్న కుమార్ అవగాహన మరియు సూచనలుఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, పోలీసులపై నమ్మకాన్ని, ధైర్యాన్ని పెంపొందించడం ఈ కార్డన్ అండ్ సెర్చ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పలు కీలక సూచనలు చేశారుసైబర్ మోసాల నివారణ:లిలి ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు పంచుకోవడం వంటివి చేయకూడదు.డ్రగ్స్ నిర్మూలన యువతను పెడదోవ పట్టించే డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి.రోడ్డు భద్రత వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కలిగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి.నివాసాల అద్దె కొత్త వ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి నేపథ్యాన్ని, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారు నేర చరిత్ర కలిగి ఉండే అవకాశం ఉన్నందున, యజమానులు అప్రమత్తంగా ఉండాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కాలనీకి రక్షణ వలయంగా ఉంటాయని ప్రీతి ద్వారా నేరాలు నివారించవచ్చు అని నేరాలు జరిగినట్లయితే ఈ సంఘటనలు జరిగింది అట్లయితే వాటి ఆధారాలను సేకరించి తదితర ఛేదించవచ్చని ఉన్నారు. స్వీయ రక్షణ చర్యలలో భాగంగా ప్రజలు వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.ప్రజలు తమ పరిసరాల్లో ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఎస్పీ కోరారు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్

# రోస్టర్ పాయింట్ మాయ జాలం వల్ల...
## మాల ఉపకులాలకు భవిష్యత్తు మాయం కాబోతోంది
## మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మల్లేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 15,:తెలంగాణలో 2025 ఏప్రిల్ 14 నుంచి అమలులోకి వచ్చిన ఎస్సి సబ్-క్లాసిఫికేషన్ రోస్టర్ విధానం మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మాల , మాల ఉప కులాలు కలిసి అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం సమర్పించారు. మాల మహానాడు అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం మాట్లాడుతూ... రోస్టర్ పాయింట్ మాయ జాలం వల్ల మాల మాల ఉపకులాలకు భవిష్యత్తు మాయం కాబోతోంది అని అన్నారు.100 పాయింట్ల రోస్టర్‌లో ఎస్సి గ్రూప్-III (మాల)కు మొదటి అవకాశం 22వ పాయింట్ వద్ద మాత్రమే ఉండటంతో, 22 పోస్టుల కంటే తక్కువ ఉన్న నియామకాలలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. చిన్న శాఖలు, చిన్న నోటిఫికేషన్లలో మాలలకు అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రతి నియామకంలో సైక్లిక్ రోస్టర్ అమలు చేయాలని, అన్ని శాఖల్లో 100 పాయింట్ల రోస్టర్‌ను తప్పనిసరి చేయాలని, జిల్లా వారీ కాకుండా రాష్ట్ర స్థాయి సింగిల్ రోస్టర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 22వ పాయింట్ సమస్యను పరిష్కరించి, కోల్పోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం. మాల మాల ఉపకులాల జనాభా లెక్కలు తప్పుగా జరిగింది అని అన్నారు.ఈ రోస్టర్ విధానం ఇలాగే కొనసాగితే మాలల భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది అని అన్నారు.



మాలలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి అత్యవసర క్యాబినెట్ ఏర్పాటు చేసి రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు. మాల , మాల ఉప ఉద్యోగులు విద్యార్థులు , సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా సుధాకర్ , సూపర్డెంట్ యాదయ్య , సూపర్డెంట్ సత్యం , జిల్లా అధ్యక్షులు మాల మహానాడు మాసాయిపేట్ మల్లేశం , దుబాస్ సంజీవులు , ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు అనుకొని ఇండ్ల నిర్మాణాలు చేపట్టవద్దు...
## మేస్త్రీలతో సమావేశమైన సర్పంచ్ ఏండి ఫిరోజ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,బచ్చన్నపేట, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజకవర్గం.గుడ్ మార్నింగ్ పోచన్నపేట ప్రోగ్రాంలో భాగంగా రెండో వార్డు మూడో వార్డులో సందర్శించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సర్పంచ్ ఎండి ఫిరోజ్ పరిష్కార మార్గం చూపుతున్నారు. గ్రామాలలో సిసి రోడ్లకు అనుకొని ఇండ్ల నిర్మాణాలు చేపట్టవద్దని, ప్రభుత్వం నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని మేస్త్రిలతో సమావేశం ఏర్పాటుచేసి వారితో మాట్లాడారు.వార్డులలో నీటి సమస్య, వీధిలైట్లు,ఇంకా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఏ ఆపద ఉన్న ఏ సమయమైనా కాల్ చేస్తే వెంటనే అందుబాటులో ఉంటానని ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని వారు తెలియజేశారు.ప్రజలు విద్యార్థులను ప్రభుత్వ స్కూల్లో చదివించాలని కోరారు.అందుకు అనుగుణంగా స్కూళ్లలో ఏర్పాట్లు చేయడం జరిగిందని,రెండు చెట్లు కూలిపోయి ప్రమాదకరంగా ఉండడంతో వాటిని తొలగిస్తామని అన్నారు.

# సర్పంచుల గౌరవ వేతనం విడుదల కావడంతో
## హర్షం వ్యక్తం చేసిన సర్పంచులు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజక`వర్గం. బచ్చన్నపేట మండలం తెలంగాణలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఐదు నెలల కాలానికి సంబంధించిన గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో ఇటీవల ఎన్నికై బాధ్యతలు చేపట్టిన పన్నెండు వేల ఏడు వందల రెండు మంది సర్పంచులకు ప్రతీ నెలకు ఆరు వేల ఐదు వందల రూపాయల చొప్పున ఐదు నెలలకు (పది రోజుల పాటు డిసెంబర్ నెల మరియు జనవరి నుండి మే నెల వరకు)ముప్పై ఐదు వేల రూపాయల చొప్పున ఒక్కొక్కరి ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది.నేడు సర్పంచుల అకౌంట్లో డబ్బులు జమ కావడంతో బచ్చన్నపేట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఇజ్జగిరి రాములు హర్షం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో ప్రజా ప్రతినిధులను గౌరవిస్తూ వారి గౌరవ వేతనం వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందని,రెగ్యులర్గా వస్తాయని అన్నారు. ప్రజలకు సంక్షేమం పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని,రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు నిరుపేద ప్రజలకు అందిస్తున్నామని,వారి సొంత ఇంటి కళ నెరవేరుస్తున్నామని అన్నారు.

# విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు గుండె పోటు తో మృతి
## నివాళులర్పించిన పూర్వ విద్యార్థులు




మన ప్రజాప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 15: చేగుంట మండలంలోని చందాయిపేట పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు , సిరిసిల్ల పూర్ణయ్య చందాయిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానో పాధ్యాయునిగా సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను, ఉన్నత శిఖరాలకు చేర్చి, గొప్ప వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించిన ప్రధానోపాధ్యాయులు సిరిసిల్ల పూర్ణయ్య గుండె పోటు తో మన్నించాడు . వారి మృతి పట్ల చందాయిపేట సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, డి సి సి మెదక్ కార్యదర్శి బుడ్డ భాగ్య రాజ్,మాజీ సర్పంచులు స్వర్ణలత, లావణ్య గౌడ్,ముత్యాలు, మాజీ ఎంపిటిసి పబ్బ శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోజామిల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, చల్లా రామకృష్ణ, సిద్ధిరాములు, ఆకుల సుజాత,వెంకట్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, రాజేశ్వర్, వీరయ్య, పూర్వ విద్యార్థులు నిరుడి కిష్టయ్య, సుదర్శన్, శోభన్, మచ్చ శ్రీనివాస్, సలీం, సహదేవ్, ఆది సురేందర్, జయ రాములు గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్, బుడ్డ ప్రదీప్ తదితరులు సిరిసిల్ల పూర్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.


# స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ కమలాకర్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దూల్మిట్ట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం. దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ నిర్మాణానికి (పది లక్షలు సీసీ రోడ్స్ నిర్మాణానికి) రెండు రోజులక్రితం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,వద్దకు మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి తో కలిసి వెళ్లి విషయం చెప్పడంతో వెంటనే సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కి లెటర్ పెట్టగానే, దూల్మిట్ట,మద్దూరు, చేరియల్, కొమురవెల్లి,మండలాలకు,ఒక కోటి పది లక్షలు సీసీ రోడ్స్ కోసం యాబైఐదు లక్షలు పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ ఫిబ్రవరి-2026 లో ఈ నాలుగు మండలాలకు,రెండు కోట్ల అరవై లక్షల రూపాయలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేశారని తెలియజేస్తూ ఈ నాలుగు మండలాల ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,వార్డ్ సభ్యులు,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గంగాధర్,గ్రామస్తులు, పెద్దలు,మహిళలు, పాల్గొన్నారు.

# చుంచనకోట ఏనెలపై గోమాత చిత్రం





మనప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజక వర్గం.సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,చుంచనకోట గ్రామ పరిధిలోని ఏనెలపై అరుదైన గోమాత చిత్రాన్ని డిస్కవరీ మాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తన మట్టి ఫౌండేషన్ సభ్యులు వినయ్,గోలి గణేష్,లతో కలిసి గుర్తించారు.చుంచనకోట గ్రామంలోని,చెరువును ఆనుకొని ఉన్న ఏనెలో అత్యంత ఎత్తైన భాగంలో ఈశాన్యానికి అభి ముఖంగా,గోమాత చిత్రాన్ని గుర్తించారు.చరిత్ర పూర్వ యుగంలో ఆవుల చిత్రాలు సర్వసాధారణంగా కనిపిస్తాయి కానీ ఇక్కడ మాత్రం ఆవుకు పెద్ద పాల పొదుగు,ఆ పొదుగు నుండి నిరంతరాయంగా పాలధారలను వర్షిస్తున్నట్టుగా చిత్రించడం ఇక్కడ ప్రత్యేకంగా కనిపిస్తుంది.ఈ చిత్రం నవీన శిలాయుగానికి చెందినది.అప్పటి మానవుడు పశుపోషణ,పశు ఆరాధన చేశాడు.పశువులను వేటాడటం కాకుండా వాటిని మచ్చిక చేసుకుని పాలను సేవించాడు.వ్యవసాయం సాగు కోసం ఉపయోగించాడు.పశువుల మందలను పెంపు చేశాడు.పేడను ఎరువుగా ఉపయోగించాడు.ఈ క్రమంలో ఆవును,ఎద్దును పూజించే సంస్కృతిలోకి వచ్చాడు.ఆవును గోమాతగా చూసే దృష్టి అప్పటికే ఏర్పడింది.ఆవుతో పాటు ఎద్దు చిత్రం,పదునైన కొమ్ములతో మూపురం గల చిత్రం,పాక్షికంగా ఉన్న జింకల చిత్రాలు,పాదముద్రలు,ఒక పొడవైన మనిషి చేతిలో కర్ర ఎడమ చేతితో జుట్టునీ పట్టుకున్న చిత్రం,అస్పష్టమైన కొన్ని చిత్రాలుఉన్నాయి.చుంచనకోట పరిధిలోని ఏనెల పైననే త్రిశూలం శివలింగం,తలకిందుల మనిషి చిత్రం,వీటిని చక్కగా ఫ్రేమ్ కట్టినట్టుగా ఉన్న అరుదైన చిత్రంను పరిశోధకుడు గతంలో గుర్తించారు.ఈ ఏనెలను ప్రభుత్వం రక్షణ పరిధిలోకి తీసుకొని రావాలనీ ఆకాంక్షించారు

# యుద్ద ప్రాతిపధికన డంపింగ్ యార్డును తొలగించాలి




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ప్రజావాణిలో డిమాండ్ చేసిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట కమిటీ.లేనియెడల ప్రజా ఆందోళనలు నిర్వహిస్తామని ప్రకటించిన పోరాట కమిటీలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతలు. అధనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారికి సమర్పించిన వినతి పత్రం.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డును యుద్ద ప్రాతిపదికన వెంటనే తొలగించాలని ప్రజావాణిలో జవహర్ డంపింగ్ యార్డు పోరాట కమిటీ డిమాండ్ చేసింది. 2026, జూన్-15, సోమవారం రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.విజయేందర్ రెడ్డి గారికి జేఏసీ చైర్మెన్ షేక్ షావలి అధ్యక్షతన జవహర్ నగర్ డంపింగ్ యార్డు కో-కన్వనర్స్, కమిటీ సభ్యులు వినతిపత్రాన్ని సమర్పించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి చైర్మన్ షేక్ షావలి తో పాటు జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, గడ్డం సదానందం సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఎం టి.శివన్నారాయణ, తెలంగాణ జన సమితి బద్రగామి ఆంజినేయులు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, జనవిజ్ఞాన వేదిక ఎం.శ్రీనివాస్, పిడిఎం చంద్రమౌళి, పికెఎం డి.జాన్, జనవాణి ప్రతాప్, సిఐటియు నర్సింగరావు, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, టియుసిఐ వి.ప్రవీణ్, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, కవి, కళాకారుడు మేడశీను, శ్రావణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మోనార్క్ దుర్గాప్రసాద్, జర్నలిస్ట్ కొన్నెవేణు, సిహెచ్ మాదవరెడ్డి, రాంపల్లి అశోక్ కుమార్, జేవివి పి.శేషగిరిరావు తదితరులు పై కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.



డంపింగ్ యార్డు చుట్టుముట్టూ ఉన్న జవహర్ నగర్, కాప్రా, యాప్రాల్, కీసర, దమ్మాయిగూడ, నాగారం, రాంపల్లి, ఘట్ కేసర్ లాంటి తదితర ప్రాంతాల్లో ప్రకృతి పర్యావరణాన్ని, మానవ మనుగడను, ఇతర జీవరాశులను దెబ్బతీస్తున్న డంపింగ్ యార్డు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ప్రజల ఆరోగ్య భద్రతమీద డంపింగ్ యార్డు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. గాలి, నీరు, నేల పూర్తిగా కలుషితంగా మారి, ప్రపంచంలోనే ప్రమాదకరమైన ప్రాంతంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు నాలుగువ స్థానంలో ఉన్నదని పర్యావరణ శాస్త్రవేత్తలు, సైంటిస్టులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని గుర్తుచేశారు. పాలకులకు భారత రాజ్యాంగంమీద ప్రమాణం చేసి, చట్టబద్ద ప్రజాస్వామ్యమైన రాజ్యాంగ బద్ద పాలనను అనుసరిస్తామని చెప్పి, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. గత ఎన్నికల సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి, బాదిత డంపింగ్ యార్డు ప్రజలను ఓటు బాంకు రాజకీయాలకే పరిమితం చేయడాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైన ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న, వెంటనే ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని సూచించారు. మంచిగాలి, నీరు ఆరోగ్య భద్రతలో బాగంగా జీవించే హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో జరిగే ప్రజా పోరాటాలకు, ఆందోళనలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి ఈ సందర్భంగా హెచ్చరించింది

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం,ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారుల నుండి వినతులను పరిశీలించిన ఎస్పీ నరసింహ



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్..సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు.చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి
## జేఏసీ డిమాండ్...



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో కార్పొరేట్ విద్య నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.విద్య అనేది వ్యాపారం కాదని, ప్రతి బిడ్డకు విద్యను అందించడం రాష్ట్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టీఈ) చట్టం2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని అనేక విద్యాసంస్థలు ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని జేఏసీ నాయకులు ఆరోపించారు.ఈ పరిస్థితిని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నోజి శ్రీనివాసులు, ఎన్‌బీఎంఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్, ఎన్‌బీఎంఐ తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ రవి రాజ్ రాథోడ్, జనసేన సీనియర్ నాయకులు రమేష్, ఆర్. భరత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థకు వర్తించే విధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.అలాగే ఆర్‌టీఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.విద్య ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణం ప్రజావాణి దరఖాస్తులు 113జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లా డుతూ, ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఆయా శాఖలు ఖచ్చితమైన సమాచారాన్ని సంబంధిత ఫార్మేట్ లో అందించాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో శానిటేషన్, త్రాగునీరు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే చర్యలు చేపట్టాలని, వర్షాకాలం మొదలైనందువలన ప్రకృతి వైపరీత్యాల వలన ఏవైనా అత్యవసర పరిస్థితులు వస్తే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్స్ అందుబాటులో ఉంటాయి కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెడ్ క్రాస్ సంస్థలు మానవతా దృక్పథంతో సేవలు అందిస్తున్న అందువలన వారి యొక్క సేవలు మోటివేషన్ చేయటానికి అధికారులు, సంబంధిత శాఖలు కృషి చేయాలని వారి యొక్క సేవలు వినియోగించుకోవాలని అన్నారు వారికి ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని అధికారులు అందుబాటులో ఉండాలని, వివిధ శాఖలలో సమీక్ష సమావేశాలు పెండింగ్ లో ఉంటే వెంటనే నిర్వహించుకోవాలని, ఈ యాసంగి సీజన్ లో జిల్లాలో 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినదని ధాన్యం కొనుగోలులో సహకరించిన అదనపు కలెక్టర్, సివిల్ సప్లై, డిఆర్డిఏ, మెప్మా, అగ్రికల్చర్ , మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల తాసిల్దార్ లు అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ధాన్యం కొనుగోలులో ఇంకా ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 58 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డీపీఓ 7, ఫిషరీస్ 5, డి ఆర్ డి ఏ 4, మిగిలిన 31 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 113దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈవో శిరీష, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు

## ఫుట్‌బాల్ క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసిన పరమేశ్వర్ రెడ్డి




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:కాప్రా డివిజన్ వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు బహుమతులు,సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత గల ఫుట్‌బాల్ క్రీడలో కోచింగ్ తీసుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువత మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి. యువత పెడదారి పట్టకుండా క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాప్రా డివిజన్‌లో ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని గెలీలియో కాలనీ, వల్లువర్ నగర్, కందిగూడాలలో 10 కోట్ల తో అత్యాధునిక హంగులతో ఫుట్‌బాల్ క్రీడా మైదానాలు నిర్మించనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారులని, ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ లభించాలనే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో అంతర్జాతీయ క్రీడాకారులతో మ్యాచ్ నిర్వహించి, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ రాజేందర్ ని పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ అకాడమీ సభ్యులు ఎంపిఆర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎక్స్-సర్వీస్‌మెన్ విభాగం చైర్మన్ పి.రాజేంద్రన్, విజయ్ రెడ్డి ,జాతీయ కార్యదర్శి జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పి.ధర్మేందర్, టిఎఫ్ఏ లైసెన్స్‌డ్ కోచ్ పి.డి. ఇమ్మాన్యుయేల్, ఫుట్‌బాల్ కోచ్ వి.శివకుమార్, ప్రధాన కార్యదర్శి పి.గుణశేఖర్, సీనియర్ నాయకులు ఎం.రాజు, పి.రాజశీలన్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్, ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ నాయకులు ,పడమటి మల్లారెడ్డి, బాబురావు, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, గుణశేఖర్, రాకేష్ యాదవ్, మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, రాజశీలన్, కౌకుంట్ల ప్రకాష్ రెడ్డి, అజీజ్, లింగం తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మట్టి,ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామ నియోజక వర్గం: జనగామ నియోజక వర్గం.చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామ శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు టిప్పర్లను చేర్యాల పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి, తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా కొలనుపాకలోని ఓ రైతు పట్టా భూమి నుండి మట్టిని తీసుకొని వస్తున్నారని అందిన సమాచారం మేరకు మట్టిని రవాణా చేస్తున్న ఐదు టిప్పర్లను గుర్తించి,వాటిని వెంటనే స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను చేర్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చట్టపరమైన చర్యల కోసం మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## అవినీతికి పాల్పడ్డ జెడ్పీ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్!



మనప్రజాప్రతినిధులు దినపత్రికి సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణం పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడిన జడ్పి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్ కె .మెయినోద్దీన్ ను సస్పెండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గరిడేపల్లి మండలంలో పని చేస్తున్న సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో రుజువు కావడంతో మెయినోద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెయినోద్దీన్ గతంలో గరిడేపల్లి మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన తన పరిధిలోని పలువురు పంచాయతీ కార్యదర్శుల నుండి వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.కలెక్టర్ ఆదేశాల మేరకు మెయినోద్దీన్ చేసిన వసూళ్లపై ఎంక్వైరీ చేపట్టగా విచారణలో పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలతో సహా నిజాలు నిరూపితమయ్యాయి. విచారణ నివేదిక ఆధారంగా సదరు సీనియర్ అసిస్టెంట్‌పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతిని సహించేది లేదనే హెచ్చరికలతో ఆయనను సస్పెండ్ చేస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా అవినీతికి పాల్పడితే ఇలాంటి చర్యలే ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

## పాఠశాల ల పై అమావాస్య ప్రభావం
## విద్యార్థులందరూ గైర్హాజరు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 15:పాఠశాలలో అమావాస్య కారణంగా మసాయి పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొదటిరోజు విద్యార్థుల హాజరు నత్తనడకన సాగిందని, మండల విద్యాధికారి మధుసూదన్ రావు తెలిపారు, పట్టణ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 మంది, ప్రాథమిక పాఠశాల లో 15 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని అన్నారు, అమావాస్య కారణంగా ప్రవేశాలపై తల్లిదండ్రులు ఆసక్తి చూపలేదని . మంగళవారం నుంచి పాఠశాలలు,అడ్మిషన్లు యధావిధిగా కొనసాగుతాయని,మండలం లోని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల చేర్పించాలని ఆయన కోరారు.

